జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







ఆదివారం, జనవరి 4, 2026 పేజీలు: 12

### ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో
# వేగం పెంచాలి
### -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**నాగర్ కర్నూల్: జనవరి 03ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలో సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదు నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు,కలెక్టర్లు,ఈ. ఆర్. ఓ. లు,ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని,స్పెషల్ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని,ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని,ఈ ప్రక్రియ జనవరి చివరి లోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆర్డీవోలు,తాహసిల్దార్లతో సమావేశం నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను కలెక్టర్

- మిగతా 2లో..

### విద్యాభివృద్ధికి తొలితరం మహిళా ఉద్యమకారిణి
# సావిత్రిబాయి పూలే
### ఆమె స్ఫూర్తిని నేటితరం మహిళా ఉపాధ్యాయురాలు అందిపుచ్చుకోవాలి
### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



2 లో

### సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అభివృద్ధికి
# పునరంకితం కావాలి
-కలెక్టర్ విజయేందిర బోయి
- జిల్లాలోని 17 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు
- మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలికి ఘన నివాళులు



2 లో

### వ్యవసాయ అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్య సాధనకు సమన్వయంతో
# కృషి చేయాలి
జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/ సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్.




2 లో

### నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచవ్యాప్తంగా
# గుర్తింపు
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ.



11 లో

# విద్యాభివృద్ధికి తొలితరం మహిళా ఉద్యమకారిణి
# సావిత్రిబాయి పూలే

నాగర్ కర్నూల్ జనవరి 3(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నాగర్ కర్నూల్, డిఇఓ రమేష్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తిసాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగాతీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికిబాటలు వేశారని, తద్వారా ఆధునికభారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం,కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసినపోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమనిఅన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజికకట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలుఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని,అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినటువిద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర?యించిందని తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి అధికారికంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
ఈ సందరర్భంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని 15 మంది ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మహిళా ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి




ఆదేశించారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (%ా×=%) కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పురోగతిని గణాంకాలఆధారంగా సమీక్షించారు.ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు,సమానమైన వివరాలు,బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని,స్వీకరించిన దరఖాస్తులు, ఎంట్రీలు,సవరణలు,తొలగింపులు,నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని,ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

### సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అభివృద్ధికి
# పునరంకితం కావాలి

మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందరర్భంగా ఆమె మాట్లాడుతూ "సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యా రంగంలో జిల్లాను మరింత మెరుగుపరచి ముందంజలో ఉంచేందుకు పునరంకితం కావాలి" అని ఉపాధ్యాయులకుసూచించారు. సావిత్రిబాయి పూలే దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని గుర్తుచేశారు. ఆ కాలంలో సమాజ ఆంక్షలను ఎదుర్కొంటూ బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన దంపతుల్లో ఆమె పాత్ర అపూర్వమని పేర్కొన్నారు.
1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలకు సావిత్రిబాయి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన విషయాన్ని వివరించారు. పూలే దంపతులు 18 పాఠశాలలను స్థాపించి, వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు.
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో 52 శాతం మహిళలు, విద్యార్థుల్లో 58 శాతం బాలికలని పేర్కొంటూ
"ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం" అని కలెక్టర్ అన్నారు.
విద్యా ప్రమాణాలను మరింతగా పెంచేందుకు, ఫలితాల్లో మెరుగుదల సాధించేందుకు పునరంకిత భావంతో పనిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల చేరికను పెంచే దిశగా ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన 17 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు "ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డులు" ప్రదానం చేసి, శాలువాలతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, డిపిఆర్ఓ పి. శ్రీనివాస్, ట్రైనీ డిపిఓ నిఖిల, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. కృష్ణ?, వివిధ శాఖల అధికారులు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వ్యవసాయ అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్య సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03 (ప్రజా జ్యోతి)

జిల్లా భౌగోళిక స్వరూపం, దయాగ్నస్టిక్ విశ్లేషణ ఆధారంగా వ్యవసాయ-వాతావరణ ప్రాంతం మరియు వనరులకు అనుగుణంగా సమగ్రమైన %ూ% స్థిరమైన వ్యవసాయం అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్య సాధనకు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికేవై) కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/
పీఎండిడికేవై సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్. ఆదేశించారు. రెండు రోజుల నారాయణపేట జిల్లా పర్యటనకు శనివారం ఢిల్లీ నుంచి కలెక్టరేట్ కు వచ్చిన ఆయనకు జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి పీఎండిడికేవై సమితి సభ్యులతో రమణ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట తీవ్రత, ఉత్పాదకత, పంటకోత అనంతర మౌలిక సదుపాయాలు, ఉద్యానవన/మత్స్య పరిశ్రమ/పశుపోషణ మరియు రుణ ప్రవాహానికి వైవిధ్యీకరణతో ముడిపడి ఉన్న ఆరేళ్ల ఫలిత ఆధారిత లక్ష్యాలు ఉంటాయని, ఆరు సంవత్సరాల ఫలితాన్ని సాధించడానికి అవసరమైన వివిధ పథకాలు భౌతిక లక్ష్యమని, ఈ లక్ష్యాలను భౌతిక, ఆర్థిక పరంగా ఆరు సంవత్సరాల వార్షిక లక్ష్యాలుగా విభజించి అభివృద్ధి చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మొత్తం 36 పథకాలను ఆయా మంత్రిత్వ శాఖల సహకారం తీసుకుని పురోగతి సాధించాలన్నారు. అవసరాలు నిధులు అంటూ వేచి చూడకుండా ఉన్న వనరులను వినియోగించుకుని, ప్రస్తుతం అమలు చేస్తున్న వాటికి అదనంగా ఆయా రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కేవలం వ్యవసాయ రంగం ఒక్కటే అభివృద్ధి చెందితే చాలు అని అనకుండా పథకంలోని అన్ని పారామీటర్ల ను పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఇకపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి వచ్చి సమీక్ష చేస్తానని, పథకం సెంట్రల్ నోడల్ అధికారిగా తన వంతు సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి నెల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సభ్యులు పీఎండీడీకేవై పురోగతి పై చర్చించి సమస్యలను అధిగమించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతు వేదికల ద్వారా రైతులకు



అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని, ఆయా పథకాల అభివృద్ధికి నాబార్డు సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో మత్స్య సంపద, పాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అయితే జిల్లాలోని అనుగొండ గ్రామంలో ఆక్వా పార్క్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని జిల్లా మత్స్య శాఖ అధికారి రహమాన్ నోడల్ అధికారి కి తెలిపారు. పశు సంవర్థక శాఖ అభివృద్ధి ప్రణాళిక ను ఆ శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి వివరించారు. వారితో పాటు జిల్లాలో నదులు, రిజర్వాయర్లు, పంటల సాగు విస్తీర్ణం, ఖరీఫ్ రబీ సీజన్ లలో రైతులు పండించే వివిధ రకాల పంటల గురించి, సాగు దిగుబడి గురించి, జిల్లా జనాభా, రైతు కుటుంబాలు, ఎరువుల వినియోగం తదితర వివరాలకు జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ నోడల్ అధికారి రమణ కుమార్ క్లుప్తంగా వివరించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు, దిగుబడి,ఉద్యాన పంటల వివరాలను జిల్లా నోడల్ అధికారి సాయిబాబా వెల్లడించారు. కాగా పీఎండీ డీకేవై ఆరేళ్ల వార్షిక ప్రణాళిక పై తయారు చేసిన పూర్తిస్థాయి నివేదిక ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెంట్రల్ నోడల్ అధికారికి చూపించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, నాబార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్, డి ఎం ఓ బాలమణి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ప్రసాద్, డిపిఓ సుధాకర్ రెడ్డి, సైంటిస్ట్ రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రి బాయి పూలెను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

## కేటిదొడ్డి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గువ్వలదిన్నె జాంబయ్య ఎం.ఆర్.పి.ఎస్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ,జయంతి ఉత్సవాలు



**గద్వాల జనవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా కే టి దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే 195వ,జయంతి సందరరేగా ఆమె చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులుఅర్పించారు.ఈసందరరేగా వక్తలు మాట్లాడుతూ,సావిత్రిబాయి పూలే 1831,జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా,నైగావ్ గ్రామంలో జన్మించారు. తొమ్మిదేళ్ల చిన్న వయసులోనే ఆమెకు జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది.అప్పట్లో ఆమెకు అక్షర జ్ఞానం లేదు,కానీ తన భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే చదువు నేర్చుకున్నారు.అహ్మద్ నగర్ మరియు పూణేలో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి, దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారు.1848,జనవరి 1న పూణేలోని 'భీడే వాడా'లో జ్యోతిరావు పూలేతో కలిసి సావిత్రిబాయి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు.1897లో పూణేలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు, ఆమె స్వయంగా రోగులకు సేవలందించారు.వ్యాధి సోకిన ఒక బాలుడిని భుజాన మోసుకుంటూ ఆసుపత్రికి చేర్చిన క్రమంలో,ఆమెకు కూడా ఆ వ్యాధి సోకి మార్చి 10-1897న మరణించారు.నేడు భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే,దానికి పునాది వేసిన వారు సావిత్రిబాయి పూలే.ఆమె జయంతిని పురస్కరించుకుని మనం పొందుతున్న విద్యా ఫలాలను స్మరించుకోవడం మన బాధ్యత అని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ప్రజాసంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# పేద వ్యక్తికి న్యాయం, గౌరవం, పథకాలు సమానంగా అందాలి

## పేదరికం కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కావొద్దు
## బాల్యవివాహాలని అరికట్టాలి
## డిఫెన్సె కౌన్సెల్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03( ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేటలోని బి.సి. కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ వారు పేద మరియు బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల యొక్క ప్రయోజనాలను అందించడానికి ఉద్దేశించిన నల్సా (Effective Implementation of Poverty Alleviation Schemes) Scheme, 2015 – పేదరిక నిర్మూలన పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రకారం, పేదరికం కారణంగా ఎవరూ న్యాయానికి దూరం కాకూడదు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయడం మరియు వారు ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం. పథకాలకు దరఖాస్తు చేసుకోవడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటం మరియు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయడం. పేదరికాన్ని అనుభవిస్తున్న మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మరియు ప్రాథమిక హక్కులు అందుబాటులోకి తీసుకురావడం. సమాజంలోని బలహీన వర్గాల ప్రజలు వివిధ కారణాల వల్ల తమకు రావాల్సిన ప్రభుత్వ సాయాన్ని అందుకోలేకపోతున్నారు. ఈ అంతరాన్ని తగ్గించడంలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి అని తెలిపారు. ప్రతి పేద వ్యక్తికి న్యాయం, గౌరవం మరియు సంక్షేమ పథకాల యొక్క పూర్తి ప్రయోజనాలు అందేలా చూడటం సామాజిక బాధ్యత. అలాగే 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావోచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. చెట్లను నాటడం, నీటి వనరులను శుభ్రం చేయడం, ప్లాస్టిక్ నిషేధం మరియు వ్యర్థాల నిర్వహణపై సహజ వనరులను వ ృధా చేయకుండా, భవిష్యత్ తరాలకు అందించలి. పర్యావరణ చట్టాలపై అవగాహన ఉన్న సమాజం మాత్రమే ప్రక ృతిని సమర్థవంతంగా రక్షించగలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,అంగన్వాడీ టీచర్లు, ఆషా కార్యకర్తలు పర లీగల్ వాలంటీర్లు మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్డి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్: జనవరి 03 ప్రజా జ్యోతి**
రెడ్డి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి జిల్లా తాలూకా మండల కార్యవర్గాలతో పాటుగ్రామ అధ్యక్షులు 350 మంది సంఘనాయకులుపాల్గొన్నారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లోగత నెలలో సర్పంచులుగా విజయం సాధించిన24 మంది రెడ్డి సర్పంచులను సంఘనాయకులుసన్మానించారు.రెడ్డి క్యాలెండర్ కు యాడ్ ఇచ్చినసభ్యులను సభకు పరిచయం చేసారు.అనంతరం కళ్యాణ మంటప నిర్మాణానికి నాలుగు కోట్ల పది లక్షల వరకు విరాళాలు ఇచ్చిన రెడ్డి సోదరులకుక ృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తాలూకఅధ్యక్షుడు డి.లింగారెడ్డి మాట్లాడుతూ కళ్యాణమంటపానికి జనరేటరు,హాల్ ఎలివేషన్,పార్కింగ్ కాంపౌండ్ పనులు కావలసి ఉందని కళ్యాణమండపము నిర్మాణ వివరాలను వివరించారు. క్యాలెండర్ కోసం యాడ్లు ఇచ్చిన రెడ్డి సోదరుల ప్రకటన వివరాలను బాల్చంద్రారెడ్డి వివరించారు.
గత సంవత్సరములోచేపట్టిన కార్యక్రమాలను కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి వివరించినారు.ఈకార్యక్రమానికి మహబూబ్ నగర్ కేంద్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి,రాజేందర్రెడ్డిముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అధ్యక్షులు దొడ్ల నారాయణరెడ్డి,కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, రాజారెడ్డి,ఇందుమతి,యశోదరెడ్డి,ఈశ్వర్ రెడ్డితోపాటు వివిధ మండలాలకు,గ్రామాలకు చెందిన అధ్యక్ష-కార్యదర పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 03:**
అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అలంపూర్ నియోజకవర్గ మండలాల గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు శాంతినగర్ లో మాజీ ఎమ్మెల్యే ఎఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# యువత చదువుతో పాటు,క్రీడల్లోనూ రాణించాలి:సరిత తిరుపతయ్య



**మల్దకల్ జనవరి03(ప్రజా జ్యోతి డివిజన్)**
:సంక్రాంతి పండుగ సందరరేగా మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహించిన మల్దకల్ మండల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి జెడ్పి మాజీ ఛైర్‌పర్సన్,గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందరరేగా ముందుగా మల్దకల్ తిమ్మప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ,యువత చదువుతో పాటు క్రీడా రంగంలోనూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.క్రీడల వల్ల శారీరక ద ృఢత్వంతో పాటు మానసిక వికాసం కూడా కలుగుతుందని,జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తూ ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలని,ఓటమితో నిరుత్సాహపడకుండా దానిని విజయానికి నాందిగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో సావిత్రి బాయ్ పూలే జన్మదినం

**నాగర్ కర్నూల్ : జనవరి 03 ప్రజా జ్యోతి**

నాగర్ జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగులసంఘం రాధాక ృష? భవన్లో శనివారం సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళా హక్కులే మానవ హక్కులు అని,తొలిసారిగా నినదించిన సావిత్రి బాయ్ పూలే 1831 జనవరి 3న, మహారాష్ట్ర లోని సత్తరా జిల్లా నైగావ్ లో జన్మించిన సావిత్రి బాయి పూలే తొమ్మిదవ ఏట ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే ను వివాహమాడి ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలై 175 సంవత్సరాల క్రితమే విద్య లేనిదే విజ్ఞానం లేదని సామాజిక అభివ ృద్ధిలో విద్య యొక్క ప్రాముఖ్యతను అంశంగా తీసుకొని అహ్మద్ నగర్ లో1848 లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 17 సంవత్సరాల వయసులోనే ఈ దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మారి దేశంలో మొట్టమొదటిసారి అస్ప ృశ్యులకు విద్యాబోధనచేసి తాను స్వంతంగా నెలకొల్పిన పాఠశాలలో బాలికలకు విద్య నేర్పించే భాధ్యతలు చేపట్టి 4 సంవత్సరాల్లో గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలు స్థాపించి సొంత ఖర్చులతో ఉచిత విద్య,ఉచిత మధ్యాహ్న భోజనం అందజేస్తూ కొద్ది కాలంలోనే వందలాది బాలికలకు ఉజ్వల భవిష్యత్తునందించారు. నాటి సామాజిక పరిస్థితులరీత్యా పాఠశాలల స్థాపనకుఇబ్బందులు ఎదుర్కుంటూ మహోన్నతమైన మహిళల విద్యా ఉద్యమాన్ని సాహసోపేతంగా నడిపి, మహిళా హక్కులే మానవ హక్కులనేనినాదంతో మహిళలను చైతన్య పరుస్తూ మహిళా సేవా మండల్ స్థాపించి,సత్యశోదక్ సమాజంతో బాల్యవివాహాలు,మద్యపానానికి,మూఢనమ్మకాలకు,సతీ సహగమనానికి, కుల వ్యవస్థలోని లోపాలను ఎండగట్టడంలో బలమయిన ఉద్యమాన్ని నడిపిన మహోన్నత స్త్రీ మూర్తిగా,ఆమె కాలంలో సంభవించిన దురిక్షే పరిస్థితిని, ప్లేగ్ వంటి మహమ్మారిని ఎదుర్కొనే సమయంలో ప్రజలకు తోడ్పడి 10 మార్చ్




1897 న ప్లేగ్ వ్యాధితో మరణించారని,స్త్రీ విద్య కోసం ఆమె చేసిన పోరాటాన్ని ఆమె అంకిత భావాన్ని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం 1852లోనే ఆమెను బాంబే ప్రెసిడెన్సీలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గౌరవించిందన్నారు. స్త్రీ జాతి భూమ్యాకాశాలు ఉన్నంతవరకు గుర్తుంచుకుంటుంది అని,భారత ప్రభుత్వం ఆమె జ్ఞాపకార్థం 1997లో తపాలా బిళ్ళను వెలువరించి తెలంగాణ ప్రభుత్వం ఆమెజయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించి నిర్వహించడం సంతోషకరమని అన్నారు. అనంతరం సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి వెంకట్ శెట్టి,మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి,సంజీవ గౌడ్,పాండు, శ్రీనివాసులు,క ృష?య్య, లింగారెడ్డి,రవీంద్ర చారి, చెన్నయ్య,లక్ష్మయ్య,వీరేశ లింగం,నరోత్తం రెడ్డి, తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు




**మల్దకల్ జనవరి 03(ప్రజా జ్యోతి డివిజన్):**

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లోని పి.యం.శ్రీ.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్దకల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి చేసిన సేవలను ఉపాధ్యాయ బ ృందం కొనియాడారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు వరలక్ష్మి,లోకేశ్వరి,పద్మలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,ఉపాధ్యాయ బ ృందం శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,బాలిక విద్య దేశ అభివ ృద్ధికి పునాది అని వరి?ంచారు. బాలిక విద్యను ప్రోత్సహించిన చదువుల తల్లి శ్రీమతి సావిత్రిబాయి పూలే అని,బాలికల విద్యాభివ ృద్ధిలో ఆమె కృషిని,ఆమె పడిన కష్టాలను విద్యార్థులు గ్రహించి ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాల్సిందిగా ఉత్తమ ఫలితాలు సాధించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పూడూరు జడ్పీ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి





**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 03:**

జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందరరేగా అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు అయ్యన్న ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జరిపారు మరియూ మహిళఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ..

భారత దేశంలో మహిళా జాతి కోసం ఓక దేవతామూర్తి ఉదవించిన సమయం రానే వచ్చింది ఆ సమయం1831జనవరి 03 న.మహారాష్ట్రలో నైగన్ సతార ప్రాంతంలో పురుడుపోసుకుంది ఆ మహావునుభావురాలు ఎవరో కాదు మహిళా జాతికి వన్నె తెచ్చిన స్త్రీ అస్తిత్వం కోల్పోకుండా గొప్పది అని చాటి చెప్పిన మహోన్నత స్త్రీమూర్తిరాలు సావిత్రిబాయి పూలే జన్మించిన దినం భారత దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు మహిళలలా తలరాత మార్చిన గొప్ప మాత ృమూర్తి మహిళలు దేనికి తక్కువ కాదని నిరూపించిన మహానుభావురాలు భర్త అడుగు జాడలో ఉంటూ తన జ్యోతిరావు పూలే గౌరవం ఎక్కడ దెబ్బ తినకుండా తన అడుగూ జాడలో నడుస్తూ స్త్రీ జాతి కి తన జీవితాని అకింతం చేసిన బడుగు బలహీనవర్గాలకు అండ గా నిలిచిన మహానుభావురాలు జన్మించిన దినంగా ఆ మాత ృమూర్తినీ స్మరించుకుంటూ భారత గడ్డమీద ఉన్న ప్రతి ఒక్కరు ఆమెకి సాష్టాంగ నమస్కరించి పాదాభివందనం చేసిన తక్కువే ఆమె చేసిన సమాజ సేవ ఎన్నో సంఘసంస్కర్తలను స్థాపించి కీర్తినీ దేశ దేశాలు దాటి ఖండాలంతా విస్తరించి స్త్రీ జాతిని గొప్పగాచూపించినటువంటి మహా నుభావురాలు మన సావిత్రిబాయి పులే కుటుంబంలో ఒకరు సమాజం కోసం పాటు పడుతుంటే వాళ్ళని కాదని వాదించే కుటుంబంలు ఉన్న ఈ భారత దేశంలో భర్తతో పాటు తను కూడా తన జీవితాన్ని సమాజ సేవ కి అంకితం చేసిన మహానుభావురాలు అలాంటి త్యాగశీలి పూలే జనవరి న ఆమె జన్మదినం ఈ సందరరేగా భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క యువతి యువకులు ఆమెను స్మరించుకుంటూ అడుగుజాడల్లో నడుచుకుంటూ మన జీవితాలు కూడ ఆ



కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు అయ్యన, ఉషన్,ఆనందరావు,రాముడు,చెక్రిరెడ్డి,చెన్నయ్య,నాగరాజు,గోపాల్,చేరన్,కుమార్, రాజేష్,స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సై బండారి సురేష్ ను శాలువాతో సన్మానించిన బిజెపి పార్టీ మండల నాయకులు కేతూరి నారాయణ



**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**

పట్టణ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా బాధ్యతలను తీసుకున్న బండారి సురేష్. అనంతరం భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ మండల అధ్యక్షులు కేతురు నారాయణ వారితోపాటు జిల్లా నాయకులు తమటం సాయి క ృష? గౌడ్ శనివారం రోజు కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బండారి సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో శుభాకాంక్షలు తెలియపరచిన. సింగోటం గ్రామ ఉపసర్పంచ్ తమటం సాయి క ృష? గౌడ్.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**

పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు అర్జున్ గౌడుని సత్కరించినరాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్. పదవి విరమణ ప్రతి ఉపాధ్యాయునికి తప్పనిసరని తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయనిరాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్అన్నారు. ఉపాధ్యాయులుగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు అల్వాల అర్జున్ గౌడ్ ని వారి నివాసంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వ ృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని చెప్పారు విద్యార్థుల భవిష్యత్ దిశానిర్దేశం చేయడంలో కీలకంగా ఉంటుందన్నారు పదవీ విరమణ పొందినప్పటికీ వ్యక్తిగతంగా అర్జున్ గౌడ్ తన అనుభవాలను విద్యాలయాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గోవింద్ రెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకై 4 లక్షలు విరాళం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ మండలం చిట్యాల గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు చిట్యాల ముదిరాజ్ సంఘం సభ్యులు నాలుగు లక్షల రూపాయల విరాళాన్ని నిర్మాణ కమిటీకి అందజేయడం జరిగింది. గ్రామంలో ప్రతిష్టించనున్న శివాజీ విగ్రహానికి వారి వంతుగా సహాయం చేయడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ముదిరాజ్ సంఘం పెద్దలు మాట్లాడుతూ శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని. శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు, చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

### సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఉపాధ్యాయుల ఘన సన్మానం




**చిన్నంబావి, జనవరి 3(ప్రజాజ్యోతి):**
చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూర్ గ్రామంలో దేశ తొలి మహిళా.ఉపాధ్యాయురాలు.స్త్రీలజీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతిని పురస్కరించుకుని కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య.అతిథులుగా గ్రామ సర్పంచ్ వడ్డెమాన్.బిచ్చన్న, ఉప సర్పంచ్ అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి. హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందరరేగా పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్, ఉపసర్పంచ్ లను శాలువాలతో ఘనంగా.సన్మానించారు.సర్పంచ్.వడ్డెమాన్.బిచ్చన్న.మాట్లాడుతూ.సావిత్రిబాయి ం పూలే మహిళా విద్యకు బాటలు వేసిన మహోనీయురాలు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిందే. కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యాభివ ృద్ధి కోసం ఒక వాలంటీర్‌ను నియమిస్తామని హామీ ఇస్తున్నాం" అని తెలిపారు.ఉప సర్పంచ్. అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి. మాట్లాడుతూ.స్త్రీ విద్య లేకుండా సమాజ అభివ ృద్ధి.అసాధ్యం.సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడుస్తూ గ్రామంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుంది" అని.అన్నారు.ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు.మాట్లాడుతూ%ో%1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే మహిళా జాతి తలరాత మార్చిన తొలి.ఉపాధ్యాయురాలు ఎన్నో.అవమానాలు,అడ్డంకులు ఎదుర్కొని స్త్రీలకు విద్య అనే ఆయుధాన్ని అందించారు.విద్యార్థులు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి" అని.పిలుపునిచ్చారు.అనంతరం సావిత్రిబాయి పూలే గారి జీవితం, స్త్రీ విద్య కోసం ఆమె చేసిన త్యాగాలు,బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన సేవలను ఉపాధ్యాయులు వివరించారు."భర్త జ్యోతిరావు పూలేతో కలిసి సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన అరుదైన మహోనీయురాలు సావిత్రిబాయి పూలే" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధు, అంగన్ వాడి కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొని జయంతి వేడుకలను.విజయవంతం చేశారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను విద్యార్థులు అనుసరించాలి:ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సింహులు




**మల్దకల్ జనవరి 03(ప్రజా జ్యోతి డివిజన్):**
మహిళలకు సూర్తే సావిత్రి బాయ్ పూలే-మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెస్స్ యూనిట్స్ ఆధ్వర్యంలో నేడు సావిత్రి బాయ్ పూలే జయతి ని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ, మహిళలల్లో చీకటిని పారద్రోలి,చైతన్యాన్ని నింపి చదువు నేర్పిన వనిత సావిత్రి భాయ్ పూలే అన్నారు.ఆమె తన భర్త సహకారంతో ఎన్నో అవమానాలు ఎదురైన లెక్క చేయకుండా చదువు అనే ఆయుధం తో సంగ సేవకులరుగా,తాను స్థాపించిన పాఠశాల ద్వారా విద్యా నేర్పిందన్నారు.కావున నేటి విద్యార్థులందరూ ఆమెను సూర్తే గా తీసుకొని మీ తల్లి తండ్రులులకు,గురువులకు మంచి విద్య ద్వారా ధైరాన్ని నింపాలన్నారు.ఈ సందరరేగా మహిళా అధ్యాపకులు భాగ్యలక్ష్మి,మాధురి,నీలవేణి గార్లను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో %చీూా% ప్రోగ్రామ్ ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్,అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి,రాఘ వేంద్ర,సుధాకర్,శ్రీకాంత్, రంగస్వామి,ఇష్తికర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు సాంకేతిక శిక్షణే బలం

- ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు
- నైపుణ్యాభివ ృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా 'మహబూబ్ నగర్ ఫస్ట్' కార్యక్రమానికి మహిళల నుండి క ృతజ్ఞతాభివందనాలు




**మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ప్రాంగణంలోని మెప్మా కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళల ఆర్థిక%-- %సామాజిక అభివ ృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని 'మహబూబ్ నగర్ ఫస్ట్' ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణ కేంద్రంలో మహిళలు స్వయంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా మహిళలు మాట్లాడుతూ ం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంతో తమలో ఆత్మవిశ్వాసం పెరిగిందని, కంప్యూటర్ నైపుణ్యాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళల ఉద్యోగావకాశాలు, ఆర్థిక స్వావలంబన కోసం చేపడుతున్న చర్యలు తమ జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చాయని తెలిపారు. 'మహబూబ్ నగర్ ఫస్ట్' కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివ ృద్ధి, సాంకేతిక శిక్షణ, ఉపాధి అవకాశాలపై ఎమ్మెల్యే చూపిస్తున్న దూరద ృష్టి అభినందనీయమని మహిళలు అభిప్రాయపడ్డారు. ఆయన నాయకత్వంలో మహబూబ్ నగర్ మరింత అభివ ృద్ధి దిశగా సాగాలని ఆకాంక్షిస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.

# మహిళా సాధికారత లక్ష్యంతో సేవా కార్యక్రమాలు

- 'మహబూబ్‌నగర్ ఫస్ట్'లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవం ఘనంగా
- ఉచిత నైపుణ్య శిక్షణా కోర్సులతో మహిళలకు ఆర్థిక సామాజిక స్థిరత్వం
- "మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలి" : పర్యవేక్షకుడు గుండా మనోహర్

మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వాహకులు బర్త్‌డే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకుడు గుండా మనోహర్ ం మహిళలు స్వావలంబనతో ముందుకు సాగేందుకు, ఆర్థికంగా మరియు సామాజికంగా బలోపేతం కావడానికి ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలు కీలకమని తెలిపారు. స్వంత నిధులతో వివిధ నైపుణ్య కోర్సుల్లో ఉచితంగా శిక్షణ అందించడం మహిళా సాధికారతకు గొప్ప దిశానిర్దేశమని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాభివ ృద్ధి దిశగా మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యక్రమం కొనసాగుతుండటం ప్రశంసనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ నిజలింగప్ప, అనిల్, ట్రైనర్లు కవిత, వాణి, గౌతమి, అనూష, రాధిక, మౌనిక, సమీనా, నిఖత్ ఉన్నీసా, పావని తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు యెన్నం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్
- వికలాంగుల స్వావలంబనకు ట్రైసైకిళ్ల పంపిణీ
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవం సందరరేగా సేవా కార్యక్రమాలు.

**మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికలాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బెజ్జుగం రాఘవేందర్, ఎదిర ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందరరేగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ "ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేదలు, నిరుపేదలు, వికలాంగుల సంక్షేమానికే ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యక్షంగా సహాయం అందించే నాయకుడు" అని పేర్కొన్నారు. వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ ద్వారా స్వావలంబనతో జీవించే అవకాశం పెరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదినం నిర్వహించడం సమాజానికి సూర్తేదాయకమని అన్నారు. నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.
తరువాత వికలాంగులతో కలిసి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇన్‌చార్జ్ గోనెల శ్రీనివాసులు, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, పార్టీ నాయకులు మాధవ రెడ్డి, బండి మల్లేశ్, ప్రవీణ్‌కుమార్, శేఖర్, చందు యాదవ్, దేవేందర్ నాయక్, శ్యాం, కార్యకర్తలు, వికలాంగులు పాల్గొన్నారు.



# మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

## జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03( ప్రజా జ్యోతి)**



శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు సావిత్రిబాయి పూలే గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను, వాటన్నిటిని అధిగమించి తాను చదువుకోవడంతో పాటు మొదటిసారిగా సమాజంలో మహిళ లు చదువుకోడానికి ప్రోత్సహించి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, వారి స్ఫూర్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్య శాఖ అధికారి రహమాన్, డీ పీ ఆర్ వో రషీద్, డీ పీ వో సుధాకర్ రెడ్డి, సీ పీ వో ఖగ వాహన్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు,వసతి గృహాల వార్డెన్లు, బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లాపూర్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న బండారి సురేష్ కి శాలువాతో సన్మానించిన జిల్లా టిఆర్ఎస్ పార్టీ నేతలు

**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న బందారి సురేష్ ఎస్సైని శాలువతో సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ నేతలు.నూతనంగా వచ్చిన ఎస్సై బండారి సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ నేతలు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై రిషికేష్ వనపర్తికి బదిలీ ఆయన స్థానంలో ఎస్సై బండారి సురేష్ ను నియమించారు ఆయన శుక్రవారం రోజు కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాధ్యతలు తీసుకున్నారు, విషయం తెలిసిన నాగర్ కర్నూల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నేతలు శనివారం రోజు ఆయనను కొల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ నేతలు. కారంగి బ్రహ్మయ్య ఆర్ఎస్పి ఫౌండేషన్ డైరెక్టర్, బీఆర్ఎస్ యువ నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా,వాల్మీకి యువజన నాయకులు భోగ్యం రామచంద్ర నాయుడు, మల్లేశ్వరం టిఆర్ఎస్ 8 వార్డ్ మెంబర్ బంకలు మూర్తి,ఆర్ఎస్పీ ఫౌండేషన్ నాయకులు పరిమళ ప్రకాష, కాటం విషు? తేజ,రవి, మల్లేశ్వరం టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బంకలి మధు తదితరులు పాల్గొన్నారు.




# మాట నిలబెట్టుకున్న సర్పంచ్

**సొంత నిధులతో,కంపతారు చెట్ల తొలగింపు**



**చిన్నంబావి.జనవరి 3 (ప్రజాజ్యోతి)**

రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇస్తారు. కానీ గెలిచాక వాటిని పట్టించుకునే వారు తక్కువ అయితే వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని బెక్కె%శీ% గ్రామ సర్పంచ్ కమలా బాయి మాత్రం ఇ%శీ%దుకు భిన్నమని నిరూపించినారు తనను నమ్మి గెలిపించి ప్రజల కోసం రెండు సంవత్సరాల కాలంగా రోడ్డు ఇరువైపులా కంపతార చెట్లు వేపుగా పెరగడంతో బాటసారి ప్రయాణికులకు వాహనాదారులకు ఇబ్బందికరంగా ఉండడంతో జెసిపి సాయంతో కంపతార చెట్లను తొలగించారు. గ్రామ సర్పంచ్ ఆదర్శంగా నిలిచారు.కమలాబాయి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనులు మొదలు పెట్టారు. అందులో భాగంగానే గ్రామ ప్రజలు ఎప్పటి నుంచో బెక్కెం నుడి మియాపూర్ వెళ్లే రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపతారు చెట్లు, ఫారం కంప తో రాకపోకల యందు ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు నూతన సర్పంచ్ కమలాబాయి దృష్టికి తీసుకొని రాగా తక్షణమే ఇరువైపుల ఉన్న కంప చెట్లను తొలగించి గ్రామ ప్రజలకు సరైన రహదారి చేయడం జరిగింది. అదే విధంగా గ్రామ సభకు గ్రామంలో ఉన్న శాఖలన్నియు అందరూ హాజరు అయి ఈ అందరి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చర్చించు కోవడం జరిగింది. గ్రామ పంచాయతీ లో ఉన్న వార్డులలో సమస్యలన్నీ పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అందరూ సంతోషంతో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కమలబాయి, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు దారాసింగ్, కాంతయ్య ఉప సర్పంచ్ శివ, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**

మండల విద్యాధికారిఆర్ . ఐ.డి.ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు శనివారం సావిత్రి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలను ఘనంగా పురస్కరించుకుని ఆమెను గురించి సంఘసంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి ఆమె నిన్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య.కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని ఆధునిక విద్యా ద్వారా స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి ఒకటోన పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించింది కుల వ్యవస్థ పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు అస్పృశుల మహిళ సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని చెప్పుతూ ఇంకా నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసింది సమాజంలోని కులతత్వం పురుష నిత్య ధోరణిలో కలిగి నా చాలా మంది పండిత వేదావులందరికీ ఆమె కేవలం జ్యోతిరావు పూలే భారీగా మాత్రమే తెలుసు.ఆనాడు జరిగినటువంటి సంఘటనలను గురించి విద్యార్థిని విద్యార్థులకు విషాదపరచడం.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము పాల్గొనడం జరిగినది.



# ప్రభుత్వ విద్యార్థులు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారు" మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

**-విద్యార్థుల భవిష్యత్తే నిజమైన 'రిటర్న్ గిఫ్ట్'**

**– పదవ తరగతి విద్యార్థులకు ఉచిత డిజిటల్ కంటెంట్ పంపిణీ "**



**మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నగరంలోని మదీన మసీదు, రాంనగర్, షాబజార్, మోతీనగర్ మరియు ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ షాబజార్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తమకు నాణ్యమైన విద్య, ఉత్తమ వనరులు అందించేందుకు చేస్తున్న కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆనంద్ కుమార్ గౌడ్ విద్యార్థుల బంగారు భవిష్యత్తే ఎమ్మెల్యే లక్ష్యం అని, స్వంత నిధులతో ఉచిత డిజిటల్ స్టడీ మెటీరియల్స్ అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఏ విషయంలోనూ తక్కువ కాదని, సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. "ఈ స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలు సాధించాలి. ఐఐటి సీట్లు సాధించి, అదే ఎమ్మెల్యేకు నిజమైన రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలి" అని విద్యార్థులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, జాజి మొగ్గ నర్సింహులు, నాయకులు అజ్మత్ అలీ, డీలర్ రఘు, లీడర్ రఘు, శేఖర్, కుర్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న ఐఐటి అర్హత పరీక్ష

**-ఎంపికైన విద్యార్థులకు 50 రోజుల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ**

**మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు ఐఐటి కళాశాలలో సీట్లు సాధించేందుకు లక్ష్యంగా, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 50 రోజులపాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఎంపిక ప్రక్రియలో భాగంగా అర్హత పరీక్షను ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు తెలంగాణ చౌరస్తా సమీపంలోని మోడ్రన్ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత పరీక్షకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు మాత్రమే హాజరుకావాల్సి ఉంటుందని, తెలుగు మీడియం%–%ఇంగ్లీష్ మీడియాలో చదువుతున్న వారు అందరూ అర్హులేనని తెలిపారు. అయితే ప్రతి పాఠశాల నుంచి గరిష్ఠంగా ఐదుగురు విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరుకావాలని స్పష్టం చేశారు.ఎంపికైన విద్యార్థులకు జనవరి 19 నుంచి మార్చి 10 వరకు నిష్ణాతులైన అధ్యాపకుల బృందం పర్యవేక్షణలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించనున్నట్లు గుండా మనోహర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని 17 మండలాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సోంబూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# 'పెద్దమారూర్ జడ్పీ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

-మహిళాభివృద్ధికి బాటలు
వేసిన సావిత్రిబాయి పూలే... హెచ్.ఎం. రమణమ్మ,
-సర్పంచ్,ఉపసర్పంచ్‌లకు మహిళా ఉపాధ్యాయుల ఘన సన్మానం





**చిన్నంబావి,జనవరి 3(ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాక జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు రమణమ్మ, అలివేలమ్మలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులు సర్పంచ్,ఉపసర్పంచ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమణమ్మ,అలివేలమ్మలు మాట్లాడుతూ. భారతదేశ మహిళా జాతికి వెలుగు నింపేందుకు ఒక దేవతామూర్తి అవతరించిన రోజు జనవరి 3, 1831. మహారాష్ట్రలోని నైగావ్, సతారా ప్రాంతంలో జన్మించిన సావిత్రిబాయి పూలే దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళల జీవితాలకు కొత్త దారి చూపించారు.మహిళలు దేనికీ తక్కువ కాదని నిరూపించిన మహనీయురాలు ఆమె, అని అన్నారు. భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూనే, తన స్వంత గుర్తింపును కోల్పోకుండా స్త్రీల విద్య, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి సావిత్రిబాయి పూలే. ఆమె చేసిన సేవలకు సాష్టాంగ నమస్కారం చేసినా తక్కువే," అని పేర్కొన్నారు.నేటి యువతీ యువకులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, ఆమె అడుగుజాడల్లో నడుచుకుంటూ సమాజ సేవకు అంకితమవ్వాలి," అని వారు అన్నారు అలాగే,సర్పంచ్ కేతపాక జయమ్మ, లక్ష్మయ్య ఉప సర్పంచ్ ఎం నరేష్ యాదవ్,మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే భారతదేశ మహిళా చరిత్రలో ఒక వెలుగురేఖ. ఆమె మహిళల విద్య కోసం చేసిన పోరాటం వల్లే నేడు అమ్మాయిలు చదువుల్లో, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో ముందుకు వస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే మా లక్ష్యం. ముఖ్యంగా బాలికల విద్యకు ఎలాంటి లోటు రాకుండా గ్రామ పంచాయతీ పూర్తి సహకారం అందిస్తుంది.సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి అమ్మాయికి చదువు అందేలా మనమందరం బాధ్యతగా పని చేయాలి. ఆమె ఆశయాలను గ్రామ స్థాయి నుంచే అమలు చేయాల్సిన అవసరం ఉంది." అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాక జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు జి.హెచ్.ఎం. రమణమ్మ, అలివేలమ్మ, పి. షబానా బేగం, శివలీల, పుష్పావతమ్మ, భరత్, యాదయ్య, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలి

## లేనియెడల మంత్రుల ఇండ్లు ముట్టడిస్తాం
## బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్



**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**
పట్టణ కేంద్రంలోగవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులతో బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విద్యార్థుల చదువులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని అన్నారు అనేక కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల చదువుపై సమీక్షలు జరపకపోవడం సిగ్గుచేటు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకపోవడం సిగ్గుచేటు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8150 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నప్పటికీ విడుదల చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం విద్యారంగంపై చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పూర్తిస్థాయిలో రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వానికి ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ విద్యారంగంపై ఉండకపోవడం చాలా బాధాకరమన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిస్తామని అదేవిధంగా ప్రజాప్రతినిధులు ఇళ్లలు ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల ఉన్నత చదువుకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులకు బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు గురవుతున్నారని. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రుల ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల నాయకులు శివ పరమేష్ భాస్కర్ అంజి బాబు మహేష్ అభిలాష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహణ

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి):**
అనగారిన వర్గాల విముక్తి కోసం పాటూ పడి మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహా త్యాగశీలి సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె. కుర్మయ్య అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో డా.,బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె. కుర్మయ్య సభ్యులతో కలిసి సావిత్రిబాయి పూలే వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు కె.కుర్మయ్యతో పాటు పలువురు మాట్లాడుతూ నేటితరం మహిళలు ఆమెని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక మార్పు కోసం ముందుకు సాగాలని మహిళ చైతన్యమే జాతి విముక్తి అని అదే స్ఫూర్తితో నేటితరం మహిళలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆధునిక భారతదేశంలో అభివృద్ధిలో మహిళలకు ప్రభుత్వాలు విస్తృత అవకాశాలు కల్పించాలని పలువురు సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. ఈ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు,అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు ప్రవీణ్,బహుజన విద్యార్థి కన్వీనర్ జి. నరేష్ ,జాను, బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు జె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**జనవరి తేదీ 3/01/2026 (ప్రజా జ్యోతి)**
కృష్ణ మాల ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కృష్ణ మండలంలోని హిందూపూర్ గ్రామంలో చదువుల తల్లి త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఈమె 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సాతారా జిల్లా కందోవాలి తాలూకా నయగావ్ లో జన్మించడం జరిగింది. ఈమె 9 సంవత్సరాల వయసులోనే మహాత్మా జ్యోతిబాపూలే తో వివాహము జరిగింది. జ్యోతి రావు పూలే తన సహచరిణి సావిత్రిబాయి కు విద్య నేర్పి తాను మొట్టమొదట పాఠశాలను ఏర్పాటు చేసి అందులో సావిత్రిబాయిని మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె పాఠశాలకు వెళ్లేదారిలో అప్పుడున్న బ్రాహ్మణ సమాజం ఆమెపై పేడ నీళ్లు చెల్లె రాళ్లు విసిరేవారు అయినా కూడా ఆమె భయపడకుండా పాఠశాలకు వెళ్లి స్త్రీలకు విద్య నేర్పేది ఈరోజు రాష్ట్రపతితో మొదలుకొని కలెక్టర్లు రాజకీయ నేతలుగా మహిళలు చలామణి అవుతున్నారంటే దానికి మొదటి గురువు సావిత్రిబాయి పూలే. ఈమె మహిళా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. తన భర్త పూలే ఏర్పాటు చేసిన సత్యశోధక సమాజంలో తాను పనిచేస్తూ అనేకమైన కార్యక్రమాలు చేయడం జరిగింది. చివరకు మహారాష్ట్రలో పేగు వ్యాధిగ్రస్తులకు సహాయాన్ని అందిస్తూ తనకు అదే రోగం బారిన పడి 10 మార్చ్1897లో చనిపోవడం జరిగింది. ఈమె ను ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో ఉన్న అసమానతలు రూపుమాపుతూ మహిళలు మున్ముందు చైతన్యవంతులై ఈ సమాజానికి దేశానికి సమసమాజ నిర్మాణం కోసం తోడ్పడాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాల ఎడ్యుకేషనల్ సొసైటీ జిల్లా నాయకులు జి శ్రీనివాస్ పాలెం వెంకటయ్య బండారి చంద్రశేఖర్ డీలర్ శ్రీనివాసులు ఎర్ర కృష్ణ పుంజనూరు రాము అనిల్ మహదేవ్ అశోక్ మరియు కె.వి నరసింహ మరియు మహిళలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# జాతీయ రోడ్డు భద్రత వాల్ పోస్టర్ ఆవిష్కరణ:మద్దూరు ఎస్ఐ విజయ్ కుమార్

**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి03:**
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు%-%2026 సందర్భంగా మద్దూర్ మండల ఎస్ఐ విజయ్ కుమార్ మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎంవీఐ దీప్తి,ఏఎస్ఐ ఉస్మాన్,పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం,అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం,హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడమేనని తెలిపారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతోపాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని ప్రజలను ఎస్ఐ కోరారు.వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం నేరమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ కుమార్,ఏఎంవీఐ దీప్తి,ఏఎస్ఐ ఉస్మాన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పై బీఆర్ఎస్ బీజేపీ కపటప్రేమ

**-50 శాతం చేసి 90 శాతం పనులు చేసామని కేసీఆర్ అబద్దాలు చెప్పారు**
**-రోజా ఇంట చేపలపులుసు తినడానికి టైమ్ ఇచ్చారు**
**-ఉదండాపూర్ నిర్వాసితులను కలవడానికి టైమ్ ఇవ్వలేదు**
**-ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే రూ.223 కోట్లు ఇచ్చారు**
**-ఆర్అండ్ఆర్ ప్యాకేజీ మొత్తాలను కూడా సీఎం రేవంత్ పెంచారు**
**-తాము అధికారంలోకి వస్తే జాతీయ హెూదా ఇస్తానని 2014 ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ లో నరేంద్ర మోదీని ప్రకటించారు**
**-ఇప్పుడు ఈ విషయం గురించి బీజేపీ నేతలు ప్రధానిని ఎందుకు అడగరు?**
**-అసెంబ్లీలో నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల, జనవరి 3, ప్రజా జ్యోతి**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90శాతం పూర్తయిపోయాయని ఎన్నికలకు ముందు నార్లాపూర్ లో జరిగిన సభలో అప్పటి సీఎం కేసీఆర్ అబద్దాలు చెప్పారని, వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 50శాతం పనులు మాత్రమే పూర్తి చేసారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ ప్రాజెక్టు పనుల్లో కదలిక వచ్చిందని, ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ప్యాకేజీ కింద రూ.223 కోట్ల నిధులు కూడా వచ్చాయని వివరించారు.

శనివారం సాయంత్రం అసెంబ్లీలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై జరిగిన చర్చలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, బీజేపీ నేతల ద్వంద్వ విధానాలను ఎండగట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కు గుండె కాయవంటి ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితే 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఈ రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల ద్వారా మునుగోడు వరకూ నీళ్లు చేరుతాయని చెప్పారు. అయితే అత్యంత ప్రధానమైన ఈ రిజర్వాయర్ ను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, నాలుగురేళ్లపాటు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులివ్వకుండా వారి బతుకులను రోడ్డు పాల్జేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ విషయంపై దృష్టిసారించి ఇప్పటి వరకూ రూ.223 కోట్ల రుపాయలను ఉదండాపూర్ నిర్వాసితులకు అందించారని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఉదండాపూర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యను డిసెంబర్ 9 వ తేదీలోపుగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ ప్రకారంగానే వారి ప్యాకేజీ మొత్తాలను పెంచుతూ మంత్రివర్గ సమావేవంలో నిర్ణయం తీసుకున్నారని అనిరుధ్ రెడ్డి వివరించారు. 2014 ఎన్నికలకు ముందు తమ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హెూదా ఇస్తామని మహబూబ్ నగర్ లో జరిగిన బహిరంగ సభలో నరేంద్ర మోదీ ప్రకటించారని, అయితే ఇప్పుడు ఆ విషయం గురించి బీజేపీ నేతలు ప్రధాని నరేంద్ర మోదీని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీసారు. గతంలో సినీనటి రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమను చేస్తానని కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేసారు. రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తినడానికి కేసీఆర్ కు టైమ్ ఉందని, కానీ ఉదండాపూర్ నిర్వాసితులు ఆయనను కలవడానికి వెళ్తే టైమ్ లేదని వారిని అరెస్ట్ చేయించారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పై మొసలి కన్నీరు కారుసక్తున్న కేసీఆర్ ఇప్పుడు పాలమూరు లో బహిరంగ సభ పెడతానని అంటున్నారని, అయితే ఆయన ఈ సభ పెట్టకముందే ఉదండాపూర్ నిర్వాసితులకు క్షమాపణ చెప్పాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు లో భాగమైన కరివెన రిజర్వాయర్ వద్ద కుర్చీ వేసుకొని కూర్చొని పనులు పూర్తి చేయిస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేసారు. అయితే ఇప్పుడు కేసీఆర్ కనిపించడం లేదు, ఆయన కుర్చీ కూడా కనిపించడం లేదంటూ అనిరుధ్ రెడ్డి ఎద్దేవా చేసారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణపనులు 90శాతం పూర్తయ్యాయని నార్లాపూర్ లో కేసీఆర్ అబద్దాలు చెప్పారని, వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని స్పష్టం చేసారు. ప్రాజెక్టులు పూర్తి చేయడం బీఆర్ఎస్ నేతల లక్ష్యం కాదని, వాటిని అసంపూర్తిగా పెట్టి అంచనాలు పెంచి కమీషన్లు దండుకోవడమే వారి విధానమని తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతులకు సంకెళ్లు వేసి, కాంట్రాక్టర్ల జేబులు నింపడమే బీఆర్ఎస్ నేతల నీతి అని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనూ ఉదండాపూర్ నిర్వాసితులు ధర్నాలు చేసినా తాము వారిని అరెస్టులు చేయించలేదని, అందరినీ ఒప్పించి ఈరోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజర్వాయర్ పనులు చేయిస్తున్నామని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే మూడేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు, రిజర్వాయర్ కు సంబంధించిన కుడి, ఎడమ కాల్వల పనులు పూర్తి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా వాసి కావడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ను పూర్తి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని చెబుతూ, సీఎం రేవంత్ కు, డిప్యూటీ సీఎం భట్టికి అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా లోకానికి అక్షర జ్యోతిని వెలిగించిన ఆదర్శమూర్తి సావిత్రి భాయ్ ఫూలే

**సావిత్రిబాయి జయంతి వేడుకల్లో నర్వ గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి**

**నర్వ జనవరి 3 ప్రజా జ్యోతి**

అక్షర జ్ఞానములో మహిళలకు చైతన్య పరిచిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, గ్రామ సర్పంచ్ టిలేటి హనుమంత రెడ్డి, ఉప సర్పంచ్ దానిని అజయ్లు అన్నారు, శనివారం నరువ బీసీ కమిటీ హాలులో నర్వ బీసీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆయాలన్న యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి జయంతి కార్యక్రమానికి వారు పాల్గొని మాట్లాడారు సావిత్రిబాయి జీవితం ఒక చరిత్ర కాదు, అది ఒక ఉద్యమ పాఠం. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, సామాజిక సంస్కర్తగా ఆమె చేసిన కృషి మరువలేనిది ఆధునిక భారతీయ మహిళకు స్ఫూర్తి అని కొనియాడారు ఈ రోజు భారతీయ మహిళలు, బీసీ, దళిత, బహుజన బిడ్డలు చదువుకుని, ఉన్నత పదవుల్లో ఉన్నారంటే దానికి మూల కారణం సావిత్రి బాయి పూలే వేసిన ఆ మొదటి అడుగు. ఆమె జీవితం ప్రతి తరానికి ఒక పాఠం. అన్నారు, అంతకంటే ముందు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అయ్యన్న, శరణప్ప దండు అయ్యప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగి సహాయకులకు అన్న ప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్ :జనవరి 03ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఆసుపత్రిలోనీ సత్యసాయి నిత్యాన్న భోజనశాలలో రోగుల వెంట వచ్చిన సహాయకులకు లయన్స్ మెంబర్షిప్ జిల్లా కో-ఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్ అన్న ప్రసాదం పంపిణీ చేసారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన లయన్స్ క్లబ్ సమన్వయకర్త మాజీ క్లబ్ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు ఈరోజు నుండి వారం రోజుల పాటు ప్రపంచంలోని లయన్స్ క్లబ్ లు అన్న ప్రసాదాలు పంపిణీ,ఓల్డేజ్ హెూమ్ లకు సహాయం,పాఠశాలలో న్యూట్రిషన్ ఫుడ్ పై అవగాహన,అనాధలకు ఆహారం కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమె ఈశ్వరయ్య,సాయిసభ్యులు బిళ్ళకంటి కృష్ణయ్య,సత్యనారాయణ,బాలకృష్ణ,లక్ష్మణ్,సాయి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో శాస్త్రోక్తంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్ : జనవరి 03ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్కాలనిలోని సీతా రామస్వామి దేవాలయంలో పుష్యపౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు శనివారం అత్యంత వైభవంగా వేదమంత్రోచరణల మధ్య నిర్వహించినట్లుఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజాన్ అయ్యంగార్ తెలిపారు.సూక్ష్మంగా మోక్షమార్గం పొందుటకు భగవంతుని కృపాకటాక్షాలకు కలియుగ ఆరాధ దైవమైన విష్ణుమూర్తి సత్యనారాయణ స్వామిని భక్తి యుక్తంగా కొలవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో 16 మంది దంపతులతో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయని అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ధనుర్మాసం కావడంతో హెూదా దేవి మాతకు ప్రత్యేకంగా పాశుర పఠనం,తిరుప్పావై సేవా కాలం,మహా మంగళహారతి వివిధ నక్షత్ర హారతులు తీర్థ ప్రసాదాల గోష్టి నిర్వహించారు.రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే పాల్గొన్న భక్తులందరికీ అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు,కరుణశ్రీ,మురలీమోనాచార్యులు,శ్రీనివాసచార్యులు,రవీందర్,మల్లేష్,రమాదేవి, శారద,మన్యపు రెడ్డి,గొల్ల రాములు,మహిళా భక్తులు పాల్గొన్నారు.



# అధికారుల సమన్వయంతో పంచాయతీ ఎన్నికలు విజయవంతం

**-ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంకావాలి**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**






**నాగర్ కర్నూల్ :జనవరి 03 ప్రజా జ్యోతి**

అధికారుల సమన్వయంతోనే గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు దశల్లో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా,విజయవంతంచేయడంలో ప్రతి అధికారి కృషి ఎనలేనిదని కలెక్టర్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల విజయోత్సవ అభినందనసభను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులను,వివిధ స్థాయిల అధికారులను,సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులందరుసమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని,ఎలాంటిసంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించారని,జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతస్వీకరించి తక్కువ సమయంలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని,జిల్లా పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అప్పగించిన పనులను సజావుగా పూర్తిచేసి ఎన్నికల విధుల నిర్వహణలో ముందు నిలిచారని అన్నారు.ఇదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా జిల్లాలో మంచి పేరు వచ్చేలా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులందరు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.అనంతరం కలెక్టర్ ను అధికారులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,డిప్యూటీ సీఈవో,గోపాల్ నాయక్,ఆర్డీవోలు తాసిల్దార్లు, ఎంపీడీవోలు,జిల్లా అధికారులు,ఎన్నికల విధులు నిర్వహించిన నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# నర్వలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**నర్వ జనవరి 3 ప్రజా జ్యోతి**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహానీయులు, క్రాంతి జ్యోతి,సామాజిక సంస్కర్త %u% సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,నర్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత మాట్లాడుతూస్త్రీలకు విద్య హక్కు అనే భావనే లేని కాలంలో బాలికల విద్య వ్యాప్తికి ఆమె చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని ఆమె పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే ఆనాడే ఉచిత పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళల్లో విద్య, సామాజిక చైతన్యం కలిగించేందుకు కృషి చేయడంతో పాటు, మహాత్మా జ్యోతిరావు పూలే గారితో కలిసి స్థాపించిన సత్యశోధక్ సమాజం ద్వారా మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, కులవివక్ష, లింగ వివక్షలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం నిర్వహించారు. సమానత్వం, మానవత్వం, శాస్త్రీయ దృక్పథం అనే విలువలను సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పూల మాలలు,శాలువాలతో సన్మానించారు.సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను ఆచరణలో పెట్టే విధంగా నేటి మహిళా ఉపాధ్యాయులు విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే గారి జీవితం, సత్యశోధక సమాజం ద్వారా ఆమె చేసిన సామాజిక సంస్కరణలపై విద్యార్థులకు వివరించారు.ఆమె ఆశయాలను మనమంతా ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత,ఉపాధ్యాయులు రాజు, ప్రకాష్, మల్లేష్, శ్రీనివాసులు, మురళి ప్రసాద్, యాదమ్మ, స్నేహ, అబ్దుల్ సలీం, శ్రీశైలం,సురేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు




## మహిళా ఉద్యమం శక్తి మార్గదర్శి సావిత్రి బాయి పూలే

**-మహిళాభివృద్ధికి బాటలు వేసిన సావిత్రిబాయి పూలే..**

**బెక్కెం గ్రామ సర్పంచ్, కమలా బాయి..**

చిన్నంబావి జనవరి,3 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి, మండల పరిధిలోని బెక్కెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో దేశ తొలి మహిళా.ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను సర్పంచ్ కమలాబాయి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మహిళా మణులందరికీ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కమలాబాయి మాట్లాడుతూ.సావిత్రి బాయి పూలే భారతదేశంలో తొలి మహిళా.ఉపాధ్యాయురాలిగా,గొప్ప సంఘసంస్కర్తగా చరిత్రలో నిలిచారని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, తన భర్త జ్యోతీరావ్ పూలేతో కలిసి 1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కులవ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్యులు,మహిళల హక్కుల కోసం పోరాడిన మహనీయురాలని తెలిపారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజం ముందుకు సాగాలని.పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్, కాంతయ్య గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

**మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

అంధుల లిపి (బ్రెయిలీ లిపి) సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలను జనవరి 4వ తేదీ ఉదయం 11 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద గల శిశు గృహ హాల్‌లో నిర్వహించనున్నట్లు మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. జరీనా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అంధుల సంఘ నాయకులు, సభ్యులు, సామాజిక సేవా సంస్థలు విస్తృతంగా హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంధుల విద్య, ఉపాధి, స్వావలంబన దిశగా బ్రెయిలీ లిపి కీలక పాత్ర పోషిస్తోందని, జయంతి వేడుకల ద్వారా ఆ భావజాలాన్ని యువతకు చేరవేయడం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అంధుల హక్కులు, సంక్షేమ పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా అవగాహన సెషన్లు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని అంధులు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని ఆమె కోరారు.

## టౌన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం.



**కొల్లాపూర్ జనవరి మూడు ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ నేతల సమావేశం మాజీ ఎమ్మెల్యే బీర వర్షావర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఐక్యతతో పనిచేసి పార్టీ జెండాను వార్డులో ఎగరవేయాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిమాట్లాడారు .మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు మాజీ ఎమ్మెల్యే గృహంలో ఉన్న పార్టీ కార్యాలయంలో సమావేశం కార్యాచరణను నిర్ణయించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో రాబోయే మున్సిపల్ పరిధిలో గల ఎన్నికల కోసం పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా ఐక్యతతో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు గ్రామాలలో కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా అందరితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమావేశంలో వెల్లడించారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నేతలు కార్యకర్తలు ముఖ్య నేతలు కొల్లాపూర్ టౌన్ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బోయలపల్లి గ్రామ వార్డు సభ్యులు బిఆర్ఎస్ లో చేరిక

**కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న బోయలపల్లి గ్రామ పంచాయతీకి వార్డు సభ్యులుగా ఎన్నికైన మహిళా వార్డు సభ్యులు. ఆమె భర్త రాములు గ్రామ నివాసులు పలువురు మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణ లో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం ముగిసిన తరువాత బోయలపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రెడ్డి రాముడు మండల శారద తోముకుంట పావనిలతో పాటు ఆ ఊరు గ్రామస్తులు పలువురు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ గులాబి కండువాలు కప్పి భారత రాష్ట్ర సమితి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.



# ఎస్.ఐ.ఆర్ 2002తో ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**- 15 రోజుల్లో కనీసం 70% మ్యాపింగ్ పూర్తి చేయాలి**




మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా%-%2025 ప్రక్రియలో భాగంగా ఎస్.ఐ.ఆర్%-%2002 జాబితాను ప్రస్తుత ఓటర్ జాబితాతో లింక్ చేసి మ్యాపింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సుదర్శన్ రెడ్డి, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ కేవలం 41 శాతం మాత్రమే పూర్తయిందని, వచ్చే 15 రోజులలో కనీసం 70 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు రోజుకు కనీసం 30 ఎంట్రీలను లక్ష్యంగా పెట్టుకుని మ్యాపింగ్ చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్%-%2002ను ఎస్.ఎస్.ఆర్%-%2025తో బూత్ స్థాయిలో లింకేజీ ప్రక్రియను వేగవంతం చేయాలని, కుటుంబ సభ్యుల లింకేజీ పనులను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ జాబితా అధికారికంగా ప్రారంభమైన వెంటనే అవసరమైన ఎన్యుమరేటర్ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ముద్రించి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బి.ఎల్.ఓల వద్ద అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో నియమిత సమీక్షలు నిర్వహిస్తూ ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకుని కార్యాచరణ అమలు చేయాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్‌డిఓ నవీన్ పాల్గొన్నారు.

## విద్యా జ్యోతి వెలిగించిన సావిత్రిబాయి

**వీపనగండ్లలో ఘనంగా జయంతి వేడుకలు**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. విద్య ఆయుధంగా సమాజాన్ని మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీ నరసింహ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై కె రాణి. తాసిల్దార్ వరలక్ష్మి.గ్రామ సర్పంచ్ మీసాల పర్వతమ్మ. ఉప సర్పంచ్ మధుగని బాలపీరు హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల విద్య కోసం ఆమె చేసిన త్యాగాలు ఎదుర్కొన్న అవమానాలు సమాజంలో మార్పు కోసం సాగించిన పోరాటాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.బాలికల చదువు ద్వారా దేశ భవిష్యత్తు మారుతుందని వారు అన్నారు సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని దాయకమని అన్నారు.విద్య సమానత్వానికి మార్గమని సావిత్రిబాయి చూపిన బాటలో నడవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా

**-ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఆధ్వర్యంలో ఘనంగా195 సావిత్రిబాయి పూలే జయంతి**



గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 03: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్వకేట్ మధుసూదన్ బాబు,బీరెల్లి దానయ్య, నాగన్న,మాట్లాడుతూ..భారతావని బ్రిటిష్ గుప్పెట్లో ముక్కిములుగుతు నలుగుతూ నరకయాతన ఒక పక్క అనుభవిస్తుంటే
మరో పక్క మహిళా జాతి కోసం ఒక దేవతామూర్తి ఉద్భవించిన సమయం రానే వచ్చింది ఆ సమయం 1831 జనవరి 03 నా మహారాష్ట్రలో నైగన్ సతార ప్రాంతంలో పురుడుపోసుకుంది ఆ మహావునుభావురాలు ఎవరో కాదు మహిళా జాతి కి వన్నె తెచ్చిన స్త్రీ అస్తిత్వం కోల్పోకుండా గొప్పది అని చాటి చెప్పిన మహోన్నత స్త్రీమూర్తిరాలు సావిత్రిబాయి పూలే జన్మించిన దినం జనవరి 03న భారత దేశంలో మొదటిఉపాధ్యాయురాలు మహిళలలా తలరాత మార్చిన గొప్ప మాతృమూర్తి మహిళలు దేనికి తక్కువ కాదని నిరూపించిన మహానుభావురాలు భర్త అడుగు జాడలో ఉంటూ తన జ్యోతి రావు పూలే గౌరవం ఎక్కడ దెబ్బ తినకుండా తన అడుగూ జాడలో నడుస్తూ స్త్రీ జాతి కి తన జీవితాన్నీ అకింతం చేసిన బడుగు బలహీనవర్గాలకు అండ గా నిలిచిన మహానుభావురాలు ఆ మాతృ మూర్తినీ స్మరించుకుంటూ భారత గడ్డమీద ఉన్న ప్రతి ఒక్కరు ఆమెకి సాష్టాంగ నమస్కరించి పాదాభివందనం చేసిన తక్కువే ఆమె చేసిన సమాజ సేవ ఎన్నో సంఘసంస్కర్తలను స్థాపించి కీర్తినీ దేశ దేశాలు దాటి ఖండాలంతా విస్తరించి స్త్రీ జాతిని గొప్పగాచూపించినటువంటి మహానుభావురాలు.
ఈ కార్యక్రమంలోవార్డెన్ సుజాత,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మద్యం సేవించిన మత్తు లో ఉరివేసుకున్న మీనుగ సుమిత్ర



కొల్లాపూర్ జనవరి 3ప్రజా జ్యోతి కుడికిల గ్రామ నివాసరాలు మీనుగ సుమిత్ర(45), (భర్త మీనుగ ధర్మయ్య) ఇంట్లో ఉన్న మద్యము ను సేవించి మత్తులో చీర తో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య ప్రయత్నానికి శనివారం పాల్పడినది. విషయము తెలుసుకున్న కుటుంబీకులు ఆమెను ఉరి కొయ్య నుండి తప్పించి కొల్లాపూర్ లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయము తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి (బి ఆర్ఎస్) శనివారం సాయంకాలం కొల్లాపూర్ లోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న మీనుగ సుమిత్ర ను పరామర్శించి ఆమెకు సరైన వైద్య సేవలు అందించాలని వైద్యుల ను కోరగా మెరుగైన వైద్య సేవల కొరకై సుమిత్రను జిల్లా కేంద్రమునకు తరలించాలని వైద్యులు సూచించగా బంధువులు ఆమెను మెరుగైన చికిత్స కొరకై నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి హుటాహుటిన తరలించారు.

## మహిళాభివృద్ధికి బాటలు వేసిన సావిత్రిబాయి పూలే



కొల్లాపూర్ జనవరి 3 ప్రజా జ్యోతి మహిళా విద్యాభివృద్ధికి బాటలు వేసిన సావిత్రి బాయి పూలే ఆశయాలు కొనసాగించేలా నేటి విద్యార్థులు యువత ముందుకు సాగాలని పిజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది,బిఆర్ఎస్వి జిల్లా నాయకులు శేఖర్ పలువురు వక్తలు పిలుపునిచ్చారు.శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ గారు పూలమాల వేసి నివాళులర్పించారు. .కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు,ఎస్ఎఫ్ఐ నేతలు శివ,ప్రవీణ్,ఆంజనేయులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.బి

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03( ప్రజా జ్యోతి) శనివారం రోజు నారాయణ పేట పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో భారత ప్రప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకురాలు ఈశ్వరమ్మ మరియు ప్రధాన కార్యదర్శి మాధవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా సిబ్బందికి శాలువా తో సత్కరించారు .మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్ అతిథులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హిరణ్, భాను ప్రసాద్,నారాయణ, శివకుమార్ గౌడ్,పవన్,జాహంగీర్,ఖాజామైనోద్దీన్,సిరాజుద్దీన్,శ్రీనివాస్,హరీష్,నివేదిత ,ఖలీదా,ఫరీదా,హస్నోద్దీన్,భీమేష్,మునీర్,శీను పాల్గొన్నారు.



# బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వేడుకలు

## స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే 1995 వ జయంతి వేడుకలు ఘనంగా

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు స్ఫూర్తి డిగ్రీ కళాశాల లో బిసి జాగృతి సేన ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మరియు నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎల్ల కుర్మయ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే (1831-1897) భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మరియు కవయిత్రి, ఆమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బాలికల విద్య, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేశారు, 1848లో దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి, కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా, వితంతు వివాహాలు, కులాంతర వివాహాలకు మద్దతు ఇచ్చారు, ఆమె కృషి స్త్రీ విముక్తికి, సామాజిక సమానత్వానికి మార్గం చూపింది. అని అన్నాడు.తెలంగాణ ఉద్యమకారుడు కృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేజీవితం, పోరాటాలు:విద్యకు ప్రాధాన్యత: ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మారు, అని విద్యార్థులు మన ఆదర్శంగా తీసుకోవాలని మాట్లాడారు



కళాశాల ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ 1848లో భర్తతో కలిసి పూణేలో బాలికల కోసం పాఠశాల స్థాపించి, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారు. అని ప్రతి ఒక్క మహిళ ధైర్యంతో ముందుకు వెళ్లేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని కోరింది ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు ఎల్ల కుర్మయ్య , లు మాట్లాడుతూ కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం ఆమె కృషి స్త్రీ విముక్తికి, సామాజిక సమానత్వానికి మార్గం చూపింది. ఆమె జీవితం, విద్యాబోధనకు అంకితం చేశారు. అని గొప్ప వ్యక్తులను ఆదర్శంగా బాటలో నడవాలని కోరారు . ఉంద్యమకారుడు కృష్ణ, మద్దూరు మండల అధ్యక్షులు వెంకటయ్య, రాము, కృష్ణ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి

## స్త్రీ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్త్రీ ఉపాధ్యాయ దినోత్సవంగా పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రశాంతి నికేతన్ స్కూల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ-విద్యార్థులు పూలే దంపతుల సేవా విప్లవం, బాలికల విద్యా హక్కులపై ఉపన్యాసాలు ఇచ్చి సమాజంలో విద్య ప్రాముఖ్యతను వివరించారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. నాటికలు, కవిత పఠనాలు, ప్రసంగాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నిర్వాహకులు పూలే స్ఫూర్తితో బాలికా విద్య అభివృద్ధి దిశగా పాఠశాల మరింత కృషి చేస్తుందని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గైర్హాజరు అదనపు కలెక్టర్ ఆగ్రహం

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : మధుసూదన్ నాయక్ హెచ్చరిక



మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) భూత్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ శనివారం పరిశీలించారు. ఉదయం పదిన్నర గంటలు అవుతున్నప్పటికీ వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధుల నిర్వహణలో అలసత్వానికి తావు ఇవ్వొద్దని హెచ్చరిస్తూ, నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బందిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. తదుపరి మెడికల్ స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసిన మధుసూదన్ నాయక్, అత్యవసర ఔషధాలు, పాము కాటు మరియు కాటు ప్రమాదాలకు అవసరమైన మందుల లభ్యతను పరిశీలించారు. ఎక్స్‌పైరీ డేట్ గల మందులను విడిగా ఉంచి, వీటిని తక్షణమే నిర్వీర్యం చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి, అందిస్తున్న వైద్య సేవల స్థితిని విచారించారు. ఈ తనిఖీలో భూత్పూర్ తహసిల్దార్ కిషన్ కూడా పాల్గొన్నారు.



# నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు



**- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ.**





**నారాయణపేట నియోజకవర్గంప్రతినిధి జనవరి 03 (ప్రజా జ్యోతి)** నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, మరింత నైపుణ్యంతో తక్కువ సమయంలో ఎక్కువ చీరలను నేసి వ్యాపారం పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్ లో నారాయణపేట చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం లో భాగంగా 72 మంది చేనేత కార్మికులకు మగ్గలు, చేనేత అధునాతన యంత్రాలు, పరికరాలు జక్కర్డ్, ఫ్రేమ్ లూన్, వైడింగ్ మిషన్, ఫిర్కం డబ్బా,ఫిట్ లను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. నారాయణపేట లో నేసిన చేనేత చీరలకు మహారాష్ట్రలో డిమాండ్ ఎక్కువగా ఉందనీ,ఎక్కువ ఆదాయం పెంచుకోవాలన్నారు. తొందరగా స్కీమ్ అమలు చేస్తే.. మరో విడత తొందరగా మంజూరు అవుతుందనీ, లబ్ధిదారులు 10శాతం వాటా చెల్లిస్తే.. మిగతా 90శాతం వాటా కేంద్రం అందిస్తుందనీ ఆమె తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు, చేనేత కార్మికులకు చేనేత పథకాల పైన నేతన్నలకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు ఉన్న అనుమానాలు, అపోహలను అధికారులు తొలగించాలన్నారు. ఇప్పటివరకు మూడు విడతలు పూర్తి కావాలి.. కానీ మొదటి విడతలోనే ఉన్నాం.. అంటే మనం ఎంత నష్టపోతున్నామో అర్థం చేసుకోవాలనీ ఆమె సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వర్క్ షెడ్లు కూడా వస్తాయనీ, వర్క్ షెడ్ అనేది హౌసింగ్ స్కీమ్ లో భాగం అన్నారు. ఎంతమంది కి వర్క్ షెడ్లు అవసరమో అధికారులు గుర్తించి కేంద్రానికి పంపాలని ఆదేశించారు.

చేనేత కార్మికులకు పని ఒత్తిడి తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.యంత్రాల ఉపయోగంతో శారీరక శ్రమ తగ్గుతుందనీ చెప్పారు.నారాయణపేట చేనేత చీరలు మంచి క్వాలిటీ తో ఉత్పత్తి అవుతున్నాయనీ ఎగుమతి చేయగలిగితే నేతన్నలు లాభం పొందుతారని తెలిపారు.నారాయణపేట చీరలకు మంచి డిజైన్ జోడిస్తే.. మరింత డిమాండ్ పెరుగుతుందనీ పేర్కొన్నారు.చేనేత అనేది గొప్ప కళా.. దీంతో నారాయణపేట ను మరింత గుర్తింపు తెచ్చుకుందాం.. అభివృద్ధి చేసుకుందాం అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు బాబు, సహాయ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, %ంబెజూ% కోటకొండ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు, చిన్న జట్రాం చేనేత అధ్యక్షులు ఆంజనేయులు,గాంధీ నగర్ సొసైటీ అధ్యక్షుడు బత్తుల సతీష్, క్లస్టర్ అధ్యక్షులు శ్రీనివాస్, నవిలే విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

భారత ఆధునిక సాంఘిక విప్లవకారిణి, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ నేడు మహిళాలు చదువుకొనసాగిస్తూ ఉన్నత పదవులు పొంది సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తున్నారు అంటే ఆనాడు మహిళా విద్యకై కృషి చేసిన సావిత్రిబాయి పూలే కారణం అని అన్నారు.చిన్న వయసులో పెళ్లి చేసికొని, భర్త ప్రోత్సహంతో చదువు నేర్చుకోని మహిళా పాఠశాలలు నెలకొల్పి, మనువాదుల నుండి బెదిరింపులు,దాడులను ఎదుర్కొని నమ్మిన ఆశయం కోసం తన జీవితాన్ని అంటరాని, బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసారని, ఆమె ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మురళీ,ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ, నవీన్ ప్రజా సంఘాల నాయకులు వెంకటేష్ గౌడ్, నర్సింహా, ఆంజనేయులు,రాముడు, రఘు, సురేష్, సుధీర్, భాను తదితరులు పాల్గొన్నారు.



# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



## విద్యాపరంగా జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03( ప్రజా జ్యోతి)**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని, ప్రతి ఒక్కరికి తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులకే ఉంటుందని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అన్నారు. నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండో రోజు కొనసాగుతున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుక కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో నైపుణ్యం, పట్టుదలతో సావిత్రి బాయి పూలే ఉపాధ్యాయురాలు అయిందని, ఆమెను మహిళా ఉపాధ్యాయులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భర్త ఏ విధంగా ఉండాలి.. కాయిన్ కి రెండు వైపులా బొమ్మా, బొరుసు ఉన్నట్లు ఆమె తన భర్త సమాజ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. సావిత్రి బాయి చిన్న వయసులోనే బాల్య వివాహం చేసుకుందనీ, ఇంట్లోనే ఉండి చదువు నేర్చుకుని, భర్త సహకారంతో తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిందని చెప్పారు. అప్పట్లో ఆమె ఎన్నో కష్టాలు, అవమానాలు, అసమానతలు, చీత్కారాలు ఎదుర్కొని మొక్కవోని ఆత్మవిశ్వాసంతో చదువు నేర్చుకుందన్నారు. ఇప్పుడు బాలికలు చదువుకునేందుకు కేజీబీవి, గురుకుల పాఠశాలలు, అన్ని వసతి,సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థినులు ఇంకా మంచిగా చదువుకోవాలనీ ఆయన సూచించారు. ఉపాధ్యాయులది వృత్తి కాదని,సమాజ నిర్మాణానికి ఒక పునాది అని పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయులు సావిత్రి బాయినీ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆమె అప్పట్లో బాల్య వివాహాలపై ఉక్కుపాదం మోపారన్నారు. సావిత్రి బాయి మహిళలకే కాదు అందరికీ ఆదర్శం అని తెలిపారు. ఆమె అడుగు జాడల్లో నడిచి బాల్య వివాహాల నిర్మూలనకు, సామాజిక రుగ్మతలకు రూపుమాపేందుకు అందరూ కృషి చేయాలి. జిల్లాను విద్యా పరంగా ఉన్నత స్థానానికి తీసుకు వెళ్లడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ప్రశంసా పత్రం, జ్ఞాపిక,శాలువా తో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డీ ఈ ఓ గోవింద రాజులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఏ ఎం ఓ విద్యా సాగర్,జిల్లా ప్రణాళిక అధికారి నాగార్జున రెడ్డి,సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్,జి సి డి ఓ సంగీత, యాదయ్య శెట్టి,మండల విద్యాధికారులు బాలాజీ,ఆంజనేయులు,బాల కిష్టప్ప, మాధవి,కృష్ణ రెడ్డి,నిజాముద్దీన్ లు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు నర్సింహ, డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హైమవతి,జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, రుద్రసముద్రం రాములు,కనకప్ప లు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో ఆరోగ్య పోషణ దినోత్సవం'





**చిన్నంబావి, జనవరి 03 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలోనీ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం (విహెచ్ఎన్డి) మరియు (ఏఎల్ఎమ్ఎస్ సి)(అంగన్వాడి లెవల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ సమావేశం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు.పౌష్టికాహార పంపిణీ లబ్ధిదారులకు ఒక పూట భోజనంతో పాటు,టీహెచ్ఆర్(టేక్ హెూమ్ రేషన్) కింద పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పార్వతమ్మ మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారుల ఎదుగుదల కోసం అందించే పౌష్టికాహారం ప్రాముఖ్యతను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి , ఉపసర్పంచ్ సింగోటం శోభ ముఖ్య అతిథులుగా గ్రామ సెక్రెటరీ విక్రమ్ యాదవ్ . ఏ ఎన్ ఎం రాధిక . యుపిఎస్ స్కూలు ప్రధానోపాధ్యాయులు నరేందర్ పాల్గొనీ ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు కేంద్రం పనితీరును, అందుతున్న సేవలను సమీక్షించి ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణులు మరియు శిశువుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీరితో పాటు అంగన్‌వాడీ టీచర్లు పార్వతమ్మ ,ఆశా కార్యకర్తలు యశోద బాయి, రామచంద్రమ్మ ,గర్భిణులు, వేదవతి శివమణి సరస్వతి బాలింతలు శ్రీదేవి. హబీబా మరియు గ్రామస్థులు వార్డ్ నెంబరు శివుడు. మోహన్ యాదవ్ . గ్రామ పెద్దలు బాలస్వామి యువకులు, మహిళలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల మహాధర్నా

## జీతాల పెంపు, ఉద్యోగ భద్రతకు డిమాండ్







**చిన్నంబావి జనవరి 3 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు మహాధర్నా కార్యక్రమానికి హైదరాబాద్ కు బయలుదేరిన ఫీల్డ్ అసిస్టెంట్లు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల డిమాండ్ల సాధన కోసం శనివారం హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ దగ్గర మహాధర్నా నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల నుంచి సుమారు 5,000 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ ధర్నాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీసీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రపంచ కార్మిక సంఘం అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీఓ నెం.4779ను తక్షణమే రద్దు చేయాలని, వేతనాలను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలు, అనిశ్చిత ఉద్యోగ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.
ఈ మహాధర్నా కార్యక్రమంలో చిన్నంబావి మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల అధ్యక్షుడు. కత్తి కురుమూర్తి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. జీతాల పెంపు, ఉద్యోగ భద్రత వంటి డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల అధ్యక్షుడు, కురుమూర్తి తో పాటు భాస్కర్ నాయుడు, రామకృష్ణ, భారతి, తదితరులు పాల్గొన్నారు

# మహిళల కు విద్య నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు**
పెంట్లవెల్లి మండల కేంద్రంలో శనివార%శీ% స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు సిఐటియు కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సిఐటియు మండల కార్యదర్శి శివలీల పూలమాలవేసి నివాళి అర్పించారు ఆ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు మాట్లాడుతూ అనగారిన వర్గాల కు చదువు నేర్పిన గొప్ప సంఘసంస్కర్త చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు కార్యక్రమంలో మమత అరుణ జ్యోతి కెవిపిఎస్ నాయకులు లక్ష్మయ్య సరస్వతయ్య గ్రామపంచాయతీ వర్కర్లు లక్ష్మి రజిత దేవమ్మ అమలమ్మ ఈశ్వరయ్య నరసింహ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

